BHARATH SAMACHAR DIGITAL

1, జనవరి 2026, గురువారం భారత్ సమాచార్

ప్రకృతి వ్యవసాయ రైతులకు కత్తెర్లు, డ్రమ్ములు పంపిణీ



భారత్ సమాచార్, నంద్యాల జిల్లా: ఆత్మకూరు మండలం కొట్టాలచెరువు గ్రామంలో సేట్రీస్ సంస్థ, రైతు సాధికార సంస్థ (ఆర్వైఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఉద్యాన రైతులకు కత్తెర్లు, డ్రమ్ములు పంపిణీ చేశారు. 5 లేయర్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పండ్ల మొక్కలు సాగు చేస్తున్న రైతులకు ఈ పరికరాలను సేట్రీస్ జిల్లా అధికారి నారాయణ, ఆర్వైఎస్ఎస్ ఎస్ఆర్పి నరేంద్ర గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంలో విభిన్న పండ్ల పంటలు సాగు చేయడం వల్ల అధిక లాభాలు సాధించవచ్చని తెలిపారు. రైతులకు పండ్ల మొక్కలు, బయోగ్యాస్ యూనిట్లను కూడా సేట్రీస్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. నరేంద్ర గౌడ్ మాట్లాడుతూ, రసాయన వ్యవసాయం నుంచి బయటపడి ప్రకృతి వ్యవసాయం, అంతర పంటల సాగు, దేశవాళీ విత్తనాల వినియోగంపై రైతులు దృష్టి పెట్టాలని సూచించారు. భాస్కర్ అనే రైతు పాలంలో నిమ్మ, మామిడి మొక్కల ప్రూనింగ్ విధానాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సేట్రీస్, ఆర్వైఎస్ఎస్ సిబ్బంది, వ్యవసాయ అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

© 2025 Bharath Samachar